తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
జ్రా. జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

సోమవారం
15 జూన్ 2026

పేజీలు - 8




# బడికి రెడీ..

- వరంగల్ జిల్లాలో 575 ప్రభుత్వ, 255 ప్రైవేట్ పాఠశాలలు
- ప్రభుత్వ పాఠశాలల్లో 90 శాతం టెక్ట్స్ బుక్స్ ఇవ్వడానికి సిద్ధం
- ఇంకా రాని స్కూల్ యూనిఫామ్స్
- విద్యార్థులకు ఇక బ్రేక్ ఫాస్ట్
- నేటి నుండి పాఠశాలలు ప్రారంభం

**వరంగల్ బ్యూరో, జూన్ 14 (జనం సాక్షి) :** విద్యార్థులకు సెలవులు అయిపోయాయి.. తిరిగి మళ్లీ పాఠశాలలకు వెళ్లే సమయం వచ్చింది. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపేందుకు రెడీ చేస్తున్నారు. నేటి నుండి ఇక బడి ఈడు పిల్లలంతా బడిలోకి వెళ్లాల్సిందే. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4:15 నిమిషాల వరకు పాఠశాల సమయం ఉంటుంది. వరంగల్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు 575 ఉన్నాయి. ఇందులో 43,200 మంది విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్నారు. అలాగే 255 ప్రైవేట్ పాఠశాలలున్నాయి ఇందులో 80,800 మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను అధికంగా చేర్చేందుకు ప్రభుత్వం తీవ్ర కృషి చేస్తుంది. ఈ క్రమంలో బడిబాట కార్యక్రమంలో ప్రతి ఊరిలో ప్రతి వాడలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.

### పాఠశాలలకు చేరిన 90% పుస్తకాలు

విద్యార్థులకు పాఠశాల మొదటి రోజే టెక్ట్స్ బుక్స్ నోట్ బుక్స్ తో పాటు యూనిఫామ్స్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో ఇప్పటివరకు అన్ని మండల కేంద్రాలలోకి 90% పుస్తకాలు చేరినట్లు సంబంధిత అధికారి కృష్ణమూర్తి తెలిపారు. మండల కేంద్రాల నుండి ఆయా పాఠశాలల యూనిట్ వరకు కూడా ఈ పుస్తకాలు మే నెల 15 నుంచి సరఫరా అయినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టెక్ట్స్ బుక్స్ వచ్చినట్లు తెలిపారు. ఇంకా నోట్ బుక్స్ రావాల్సి ఉందని పేర్కొన్నారు. అయితే విద్యార్థులకు గత ఏడాది లాగా ఈసారి యూనిఫామ్స్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ ఇప్పటివరకు యూనిఫామ్స్ రాలేదని సంబంధిత అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈసారి యూనిఫార్మ్ కలర్ మార్చినట్లు చెప్పారు. నేవీ బ్లూ, బ్లూ కలర్ క్లాత్ తో కూడినటువంటి యూనిఫార్మ్ బాల బాలికలకు వేరువేరుగా రానున్నట్లు చెప్పారు.

### విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్

విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించే క్రమంలో ఈసారి ప్రతి పాఠశాలలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ సౌకర్యం కలిగించింది. మొదటి రోజు దోష చట్నీ సాంబార్, రెండవ రోజు మిల్లెట్ ఇడ్లీ సాంబార్, మూడవరోజు పూరి మిక్స్ కూర్మా, నాల్గవ రోజు బోండా చట్నీ సాంబార్, ఐదవ రోజు ఇడ్లీ చట్నీ సాంబార్, ఆరవ రోజు ఉప్మా చెట్నీ సాంబార్ మొదలైన బ్రేక్ ఫాస్ట్ అందించేందుకు సంబంధిత అధికారులు అన్ని రకాల ఏర్పాటు చేశారు. అదేవిధంగా విద్యార్థులకు పాఠశాలలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు చేసి వారిని చక్కగా చదువుకునేలా విజ్ఞానవంతులయ్యేలా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది.



## సింగరేణి సర్వతోముఖాభివృద్ధికి

# సమిష్టి కృషి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క**

మంచిర్యాల ప్రతినిధి, జూన్ 14 (జనంసాక్షి) : సింగరేణి సంస్థ సర్వతోముఖాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ సందర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి రాష్ట్ర ఐ.టి., ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శాసనమండలి సభ్యులు దండే విఠల్, సింగరేణి సి ఎం డి బుద్ధ ప్రకాష్ జ్యోతి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, డి.సి.పి. ఎ.భాస్కర్, సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్లు, సింగరేణి కార్మిక సంఘం ప్రతినిధి జనక్ ప్రసాద్ లతో కలిసి హాజరయ్యారు.

వార్త మెయిన్ 1లో

## ఖాకీ నీడలో కామాంధుడి ఘాతుకం

### వివాహితపై నాలుగేళ్లుగా ఎస్ఐ లైంగిక దాడి



- న్యాయం చేస్తానని నమ్మించి నరకం చూపించిన ఎస్ఐ రాజ్ కుమార్
- న్యూడ్ ఫోటోలతో బ్లాక్‌మెయిల్, రెండుసార్లు బలవంతపు అబార్షన్లు
- భరించలేక ఐజీకి బాధితురాలు ఫిర్యాదు
- హనుమకొండ పీఎస్‌లో కేసు నమోదు

వార్త మెయిన్ 12లో

# రైతన్న కాటేస్తున్న డీలర్లు

- అటవీ ప్రాంత అమాయకత్వాన్ని ఆసరా చేసుకున్న వైనం
- వ్యవసాయ రంగంలో ఇది పెద్ద ఆర్థిక దోపిడీ
- అధికారుల కన్సనాల్లో జరుగుతుందని రైతులు ఆరోపణ
- అనతి కాలంలోనే వ్యాపారంగంలో అందలం ఎత్తుకు ఎదిగిన వ్యాపారులు



**కాటారం, జూన్ 14 (జనంసాక్షి) :** ఉత్తర తెలంగాణ అందులో కరీంనగర్ జిల్లా భూపాలపల్లి జిల్లా ప్రాంతంలో గోదావరి ప్రభావ ప్రాంతంలో ఉన్న అమాయక రైతుల అజ్ఞానాన్ని ఆసరా చేసుకుని తెలివి ఉన్న కొంత మంది ఎరువుల పురుగుమందుల దుకాణం పెట్టి అమాయక రైతాంగాన్ని మోసం చేశారని, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .అసలే వెనుకబడిన ప్రాంతం విద్యాపరంగా ఆర్థికంగా వెసులుబాటు లేక వ్యాపారి వద్దకు వెళ్లి పురుగు మందులు మందు బస్తాలు తీసుకొని పంట పండిస్తే సగం ఆదాయాన్ని ఆ వ్యాపారి మింగేసిండు, దీని కారణం ఆర్థిక వెసులుబాటు, తెలంగాణ సమాజంలో ఈ ప్రాంతం చాలా వెనుక పడ్డది, చెరువు కింద ఎంతోకొంత వ్యవసాయం చేసిన పురుగు మందులు మందు బస్తాలు కొనలేని పరిస్థితి ఇదొక ఆర్థిక దోపిడీ, ప్రజల అవసరాన్ని వాడుకోవడమే, భూపాలపల్లి జిల్లాలో కాటారం 20 , మంది డీలర్లు మహాదేవపూర్ 13, మల్హారి మండల్ 16, భూపాలపల్లి 21, ముత్తారం 18, పలివెల 3, జిల్లా మొత్తం మీద 200 పైగా డీలర్లు ఉన్నట్లు తెలిసింది. వ్యాపారంలో ఎక్కడ ప్రజలు అమాయకంగా ఉంటారు అక్కడ వ్యాపారం దోపిడీ జరుగుతుంది. అరికట్టాలంటే వ్యవసాయ అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి. వెనుకబడిన జిల్లాల్లో కొంతమంది ఫర్టిలైజర్, పురుగు మందుల షాప్ యజమానులు కంపెనీ మిగతా 8లో..

# నేటి నుండే బడి గంట ప్రారంభం

### పాఠశాలల పునఃప్రారంభంపై ఎంఈఓ కీలక ఆదేశాలు



**గంగారం జూన్ 14 (జనం సాక్షి)** వేసవి సెలవుల అనంతరం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు నేటి నుండి పునఃప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో మండల విద్యాధికారి ఎంఈఓ రమాదేవి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు పూలు, చాక్లెట్లతో స్వాగతం పలికి, బడి వాతావరణంపై సానుకూలత కల్పించాలని సూచించారు. "బడికి భయం వద్దు, భరోసా ఇవ్వండి" అని ఆదేశించారు. మొదటి రోజే విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు తప్పనిసరిగా అందజేయాలి. స్టాక్ అన్ని స్కూళ్లకు చేరిందని, ఏ కారణంతోనూ ఆలస్యం చేయవద్దని స్పష్టం చేశారు. దీంతోపాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి. వంట గదులు, తాగునీరు, మరుగుదొడ్లు పరిశు భ్రంగా ఉంచాలన్నారు. మొదటి వారంలోనే బడి మానేసిన పిల్లలను గుర్తించి, వారిని తిరిగి బడిలో చేర్పించే బాధ్యత ఉపాధ్యాయులదేనని ఎంఈఓ తెలిపారు. ప్రతి టీచర్ ఇంటింటి సర్వే చేయాలని సూచించారు. ఎంఈఓ బృందం రేపటి నుంచి మండలంలోని అన్ని పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేస్తుంది. హాజరు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పుస్తకాల పంపిణీపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ప్రభుత్వం పేద పిల్లల చదువు కోసం కోట్లు ఖర్చు పెడుతోంది. నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు. పుస్తకాలు ఇవ్వలేదు, భోజనం సరిగా పెట్టలేదు అనే ఫిర్యాదు ఒక్కటి వచ్చినా కఠిన చర్యలు తప్పవు అని ఎంఈఓ రమాదేవి హెచ్చరించారు. మండలంలో మొత్తం 34 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అందులో 1000 మంది పైగా పిల్లలు హాజరవుతారని ఆమె తెలిపారు. మండలంలోని తల్లిదండ్రులు మీ పిల్లలను తప్పకుండా బడికి పంపించండి. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా నా నంబర్ 90630 42421 కు కాల్ చేయవచ్చు. లేదా టోల్ ఫ్రీ నంబర్ 1800-425-3525కు ఫిర్యాదు చేయండి" అని ఎంఈఓ రమాదేవి కోరారు.

# మామిడి సారయ్య కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందించిన బిఆర్ఎస్ నాయకుడు పోరిక కిరణ్



**గోవిందరావుపేట. జూన్.( జనం సాక్షి ). 14.06.26.** నిరుపేద కుటుంబానికి చెందిన, మామిడి సారయ్య గారు అనారోగ్యంతో మరణించగా, నిరుపేద కుటుంబం కావడంతో, వారి పరిస్థితి చూసి చలించిన, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు,కిరణ్ గారు ( మెరిట్ స్కూల్) గ్రామ అధ్యక్షుడు రమేష్, పార్టీ నాయకులతో కలిసి, సారయ్య దశదినకర్మకు, కుమారుడు మామిడి రాజుకు, 5,000,రూ, లు, ఆర్థిక సహాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో, పార్టీ నాయకులు, కాంపాటి కృష్ణ, కీర్తి.రవి, బాబర్. వార్డు మెంబర్లు స్వప్న, జీవిత, పార్టీ కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .

# రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా పూర్తి చేయాలి

### సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్




**కేసముద్రం,జూన్ 14 (జనం సాక్షి):** నత్త నడకన రోడ్డు విస్తరణ పనులతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్ అన్నారు.మున్సిపాలిటీ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ ఆందోళన నిర్వహించారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టినా..పనుల్లో జాప్యానికి కాంట్రాక్టర్ లేక అధికారుల నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు.రోడ్డుపై కంకర రాళ్లు పోసి నెలలు గడుస్తున్న నేటికీ పూర్తి చేయకపోవడంతో ప్రయాణికులు,పాదాచారులు ప్రమాదాలకు గురవుతున్నారని, రోడ్డుపైన ప్రయాణం చేయాలంటేనే భయాందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు.అధికారులు హడావిడిగా సైడ్ కాలువలను తొలగించడంలో ఉన్న శ్రద్ధ మళ్ళీ తిరిగి నిర్మాణం చేపట్టడంలో లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సైడ్ కాలువలు లేకపోవడంతో మురుగునీరు రోడ్డుపై చేరి దుర్వాసన వెదజల్లుతుందని,వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు రోడ్డు విస్తరణ పనులను శరవేగంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.సిపిఐ నాయకులు లైశెట్టి భాస్కర్,జన్ను రాజేందర్,జిలాని,వెంకన్న,వీరన్న,పాషా,సూర్యనాయక్,వీరన్న,వెంకన్న పాల్గొన్నారు.

# సమయ పాలన పాటించని తాడిచర్ల నైట్ హాల్ట్ బస్సు




**మల్హర్,జూన్14(జనంసాక్షి)** తాడిచెర్ల నుండి హన్మకొండ నడిచే నైట్ హాల్ట్ ఆర్టీసీ బస్సు సమయపాలన పాటించకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రతిరోజు హన్మకొండ నుండి తాడిచర్లకు నైట్ హాల్టుగా వచ్చి ఉదయం 5 గంటలకు వెళ్లాల్సిన ఆర్టీసీ బస్సు అరగంట ముందే బయలుదేరుతుంది.దీనితో హన్మకొండకు వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. తాడిచెర్ల నుంచి ఉదయం 5 గంటలకు వెళ్లాల్సిన ఆర్టిసి బస్ అరగంట ముందే బయలుదేరి వెళ్లిపోవడంతో దూర ప్రాంతాలకు పోయే ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. స్కూల్ ప్రారంభమవుతున్న వేళ హన్మకొండ,హైదరాబాద్ వంటి దూర ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు,ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. బస్సు బయలుదేరే టైం కంటే ముందే వెళ్లిపోవడంతో ప్రజలు ఇక్కట్ల పాలవుతున్నారు. ఇప్పటికైనా భూపాలపల్లి డిపో ఉన్నతాధికారులు స్పందించి బస్సును నిర్దేశించిన టైంలో బయలుదేరడానికి చర్యలు తీసుకోవాలి అని పలువురు కోరుచున్నారు.

# తాసిల్దార్ కార్యాలయాల ఎదుట నిర్వహించే రైతాంగ ధర్నాలను విజయవంతం చేయండి

### రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్



**బచ్చన్నపేట జూన్ 14 ( జనం సాక్షి):** జూన్ 19 20 తేదీలలో జిల్లా వ్యాప్తంగా తాసిల్దార్ కార్యాలయాల ఎదుట జరిగే రైతన్న ధర్నాలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ అన్నారు. ఆదివారం బచ్చన్నపేట మండల కేంద్రంలో రైతాంగ ధర్నాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. కేవలం 2 ఎకరాల వరకు మాత్రమే రైతు భరోసా జమ చేశారని కాబట్టి పెండింగ్‌లో ఉన్న గత 2025 వానకాలం, ప్రస్తుత యాసంగీ రైతు భరోసా నిధులు, గతం ప్రస్తుత యాసంగి సన్న ధాన్యం బోనస్ బకాయిలను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో విద్యుత్ ప్రైవేటీకరణకు దారితీసే రైతు డిస్కంను వెంటనే వెనక్కి తీసుకోవాలని, రైతులపై అదనపు భారం మోపే చర్యలను ప్రభుత్వం నిలిపివేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పొటాష్, భాస్వరం, కాంప్లెక్స్ ఎరువుల ధరలను తగ్గించి, జిల్లా అధికార యంత్రాంగం రైతులకు సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. యూరియా బుకింగ్ యాప్ కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ఆ యాప్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. రిజర్వ్ బ్యాంక్ నిబంధనల ప్రకారం బ్యాంకులు వ్యవసాయ రంగానికి 18 శాతం పంట రుణాలు అందించాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కిసాన్ సమ్మాన్ పథకాన్ని జిల్లాలోని అర్హులైన రైతులందరికీ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ాజుూ లు క్లస్టర్ స్థాయిలో క్రాఫ్ బుకింగ్ ఫీల్డ్ కు వెళ్ళి చేయాలనీ, నకిలీ కల్తీ విత్తనాలు అరికట్టడానికి సమగ్ర చట్టం చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను ప్రకారం ఎం ఎస్ పి కనీస మద్దతు ధరలు నిర్ణయించాలని రైతుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టనున్న జూన్ 19,20 తేదీల రైతాంగ ధర్నాలలో రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ మీట్యా నాయక్, జిల్లా కమిటీ సభ్యురాలు మోకు భవాని, సీనియర్ నాయకులుగురజాల లక్ష్మీ నర్సింహ రెడ్డి, మద్దోజు రామచోక్కం, బండకింది బాల్ నారాయణ, సాంబరాజు దుర్గ ప్రసాద్ తాంద్ర ఆనందం,వెంకటమ్మ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుల కుటుంబాలకు తోటి మిత్రులు రూ.40 వేల ఆర్థిక సహాయం...







**చెన్నారావుపేట, జూన్ 14( జనం సాక్షి:** మిత్రుల కుటుంబాలకు తోటి మిత్రులు రూ. 40 వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. మండలంలోని జల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ సర్దార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతనితో చిన్న నాడు పదవ తరగతి చదివిన తోటి మిత్రులు అతని కుటుంబాన్ని పరామర్శించి రూ. 30 వేలు, కారు రమేష్ అనారోగ్యానికి గురికావడంతో వైద్య ఖర్చుల కోసం అత్యవసర నిమిత్తం రూ. 5 వేలు, త్యాగరాజుకు రూ. 5 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రుడలు అశోక్, క్రాంతి, వేణు, మోహన్ రాజ్, హఫీజ్, బాలు, కృష్ణ, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంలో మంచిర్యాల ట్రస్ట్కు రాష్ట్ర స్థాయి అవార్డు



**తాండూర్, జూన్ 14(జనం సాక్షి)** అంతర్జాతీయ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లాకు చెందిన కీ.శే. కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్కు రాష్ట్ర స్థాయి ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. ఆదివారం హైదరాబాద్లోని రాజభవన్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా చేతుల మీదుగా ట్రస్ట్ ప్రతినిధులు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. రాష్ట్రంలోనే అత్యధిక సంఖ్యలో రక్తదాన శిబిరాలను నిర్వహించి, రికార్డు స్థాయిలో రక్త నిధులను సేకరించినందుకు గానూ ఈ స్వచ్ఛంద సంస్థను ఉత్తమ అవార్డుకు ఎంపిక చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**బచ్చన్నపేట జూన్ 14 ( జనం సాక్షి):** బచ్చన్నపేట మండలంలోని కొన్నే గ్రామంలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం ఘనంగా జరిగింది.1989 90 సంవత్సరానికి 36 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులంతా కొన్నే గ్రామ పాఠశాలలో కలిసి వారి పూర్వజ్ఞాపకాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి సామాజిక సేవా కార్యకర్త కూడా శివకుమార్ గౌడ్ అధ్యక్షత వహించి స్నేహితులందరినీ ఒకే వేదికపై చేర్చి వారి పూర్వజ్ఞాపకాలు పంచుకున్నారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గురువు నేర్పిన పాఠాలు నేర్చుకుని ఈరోజు ఇంత వారం అయ్యామని చిన్న వయసులో చేసిన అల్లర్లు అవన్నీ గుర్తు చేసుకుని మళ్లీ ఒకసారి బాల్యంలోకి వెళ్లినట్లు ఉందని చెప్పారు.వారితో పాటు కొండి ఉప్పల్ రెడ్డి. పాము నాగరాజు.పాము రామకృష్ణ. స్నేహితులు పాల్గొన్నారు.

## సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షురాలుగా కొండ రాజమ్మ



**మల్హర్, జూన్ 14(జనంసాక్షి)** రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మను మలహర్ రావు మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షురాలుగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి,ఈజీసీ రాష్ట్ర కౌన్సెల్ మెంబర్ దండు రమేష్, భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఐత రాజిరెడ్డి,మలహర్ రావు మండల అధ్యక్షులు బడితెల రాజయ్య,ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్,తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి,రుద్రారం సర్పంచ్ చంద్రగిరి సంపత్,కొండంపేట సర్పంచ్ జ్యోష్న సరిన్ రావు,వల్లెంకుంట సర్పంచ్ రజిత రమేష్ రెడ్డి,ఇప్పల పల్లె సర్పంచ్ లింగస్వామి, పెద్దతుండ్ల సర్పంచ్ నర్సింగరావు, చిన్నతుండ్ల సర్పంచ్ గడ్డం క్రాంతి, మల్లంపల్లి సర్పంచ్ జడి రాములు,మల్లారం సర్పంచ్ మేకల రాజయ్య ,నాచారం సర్పంచ్ ఓర్రే వనమ్మా రాజైలు , అన్నానపల్లి సర్పంచ్ మంజుల, బూత్ లెవెల్ అధ్యక్షులు ఏజెంట్ లు, ఆప్షన్ మెంబర్ కటకం శ్రీనివాస్ సీనియర్ నాయకులు వేముల చంద్రయ్యా, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతికి సేవా దృక్పథం అవసరం

**తాండూర్, జూన్ 14(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా :తాండూర్ మండలంలో అచలాపూర్ భారతి తీర్థ కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన ఉచిత న్యూరాలజీ వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది, హైదరాబాదులో నిధులు నిర్వహిస్తున్న ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ అభినయకుమార్ గట్టు జనరల్ సర్జన్ డాక్టర్ ముద్దు రాఘవ కృష్ణ ఎండి డాక్టర్ సృష్టి లో పాల్గొని వివిధ రకాల కార్పోరేట్ స్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించారు, తాండూర్ బెల్లంపల్లి ప్రాంతాలకు చెందిన పలువు వివిధ సమస్యలతో శిఖరానికి వచ్చే పరీక్షలను చేసుకున్నారు వచ్చిన 250 ముందుకి కూడా వారి వారి సమస్యలను బట్టి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు టాబ్లెట్లు పంపిణీ చేశారు అవసరం ఉన్నవారికి మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రులు రెఫర్ చేశారు హైదరాబాద్ అహ్మదాబాద్ పట్టణాలలో వైద్య వృత్తి నిర్వహిస్తూ పేరు ప్రఖ్యాతలకు ఘటించిన ఈ ముగ్గురు వైద్యులు కూడా అచ్చలాపూర్ వాస్తవ్యులే కావడం గమనార్వం అచలాపురం బ్రాహ్మణ సంఘ గట్టు విశ్వనాథ్ దంపతుల సహకారంతో నిర్వహించిన శిబిరాన్ని స్థానిక మహా వేద పాఠశాల ప్రధాన అధ్యాపకుడు దుద్దుల మనోహర్ శర్మ జ్యోతి వాళ్ళను చేసే




ప్రారంభించగా బ్రాహ్మణ సంఘ ప్రతినిధుల తో పాటు స్థానిక సర్పంచ్ స్రవంతి ఉప సర్పంచ్ కలిసి వైద్యులను సన్మానించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లలేని పేదలకు ఇలాంటి ఉచిత పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు,శిబిరాన్ని వచ్చిన వారి కోసం బిస్కెట్లు తాగునీరు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిలువకులు స్థానిక బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు ఇతరులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక...

### అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలుగా నిమ్మగడ్డ శ్రీనివాస్, అక్కపెల్లి నరేష్

**మంగపేట జూన్ 14(జనంసాక్షి)** మండలంలోని కమలాపురంలో సీనియర్ అక్రిడిటేషన్ జర్నలిస్టుల నూతన మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు ఎర్రం స్వామి అధ్యక్షతన కమలాపురం గ్రామంలో నిర్వహించిన జర్నలిస్టుల ముఖ్య సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియ అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. మండలంలోని జర్నలిస్టులందరినీ ఏకం చేస్తూ, సరికొత్త ఆశయాలతో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ సమావేశంలో ఎన్నికైన నూతన కార్యవర్గం మండల జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసేందుకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడు నిమ్మగడ్డ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అక్కపెల్లి నరేష్, గౌరవ అధ్యక్షులు ఎర్రం స్వామి, మేడ ఆదినారాయణ ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, పల్లాపు రమేష్, కోశాధికారి కురిమిళ్ళ శ్యామ్, ప్రచార కార్యదర్శులు మఠం రమేష్, అక్కినపెల్లి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రాజేష్, మహమ్మద్ ఇషాక్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీ బాధ్యులుగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మగడ్డ శ్రీనివాస్, అక్కపెల్లి నరేష్లు సంయుక్తంగా మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇతర





ముఖ్య సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ అహర్నిశలు కృషి చేస్తుంది అని అలాగే అక్రిడిటేషన్ కలిగి ఉండి, సీనియారిటీ ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రెస్ క్లబ్ సభ్యత్వం కల్పిస్తాం అని జర్నలిస్టుల హక్కుల సాధన కోసం కలిసికట్టుగా పోరాడుతాం అని వారు స్పష్టం చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని పలువురు సీనియర్ జర్నలిస్టులు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆక్రిటేషన్ జిల్లా కమిటీ మెంబర్ వడ్లకొండ వీరయ్య, కమిటీ సభ్యులు వేమ సురేష్, చింత కుమారస్వామి, ఎండి రఫీ, గాజుల పవన్ కుమార్, శివనేని మహేష్లు పాల్గొన్నారు.

# వడ్లు కొనక రైతులను హరిగోస పెడుతున్న సర్కార్

**బచ్చన్నపేట జూన్ 14 ( జనం సాక్షి ):** ఆచరణ సాధ్యం కాని దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల కష్టాలు పట్టవా అని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణా రెడ్డి, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు ఫేర్రోజ్ భాయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బచ్చన్నపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలకుల తీరుపై నిప్పులు చెరిగారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, రైతాంగ పక్షపాతి కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి వచ్చి సభలు పెడుతుంటే కాంగ్రెస్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఎద్దేవా చేశారు. కేసీఆర్ సభల భయంతోనే తప్ప, రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ రైతు భరోసా ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామంటూ అధికారంలోకి వచ్చి, ఇప్పుడు ఇసుక, మట్టి పేరుతో నిలువు దోపిడీకి తెరలేపారని మండిపడ్డారు. తక్షణమే ఇళ్లకు అవసరమైన మట్టి, ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతుల నడ్డి విరుస్తున్న యూరియా యాప్ను వెంటనే రద్దు చేయాలని, రైతులకు సరిపడా ఎరువులు ఇవ్వలేని ఈ దద్దమ్మ ప్రభుత్వం తక్షణమే గద్దె దిగాలని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నడూ ఎరువుల కొరత రానివ్వలేదని ఈ సందర్భంగా గుర్తుచేశారు.యాసంగి వడ్ల కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తంచేశారు. వర్షాకాలం ముంచుకొస్తున్నా, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లను మిల్లులకు తరలించకుండా చేతులు ముడుచుకు కూర్చుందని మండిపడ్డారు.



చేతగాని పాలనతో రైతులను హరిగోస పెడుతున్నారని, వడ్లు తడిసిపోతే రైతుల ఆగ్రహానికి కాంగ్రెస్ కొట్టుకుపోవడం ఖాయమని హెచ్చరించారు. ఇప్పటికైనా నిద్ర మత్తు వీడి వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణా రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఎండి పిరోజ్, మండల నాయకులు ఈదులకంటి ప్రతాపరెడ్డి, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ రజిత వెంకటేష్, పిఎసిహెచ్ డైరెక్టర్ చందు, వార్డు మెంబర్లు శివరాత్రిరాజు ,గంధమల్ల మాధవి మహేష్, మల్లేశం, ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వేణుగోపాల్, గోపిరెడ్డి, మున్నాభాయ్, మచ్చ సతీష్ ,అనిల్, తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు సిద్ధారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పాఠశాలు పునఃప్రారంభం

**• వేసవి సెలవులకు ముగింపు • మోగనున్న బడి గంట • పాఠశాలల బలోపేతానికి విద్యాశాఖ సన్నద్ధం**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** వేసవి సెలవులకు ముగింపు పలుకుతూ జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. దాదాపు రెండు నెలల విరామం తర్వాత విద్యార్థులు మళ్లీ పుస్తకాల సంచులు భుజాన వేసుకుని తరగతి గదుల్లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యారు. దీంతో పాఠశాలలు మళ్లీ విద్యార్థుల సందడితో కళకళలాడనున్నాయి. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థుల్లో ఉత్సాహం కనిపిస్తుండగా, తల్లిదండ్రులు కూడా పిల్లలను స్కూళ్లకు పంపేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈసారి విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ముఖ్యంగా పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, డిక్షనరీలు, ఇతర విద్యా సామగ్రి ముందుగానే పాఠశాలలకు చేరేలా చర్యలు తీసుకుంది. దీంతో మొదటి రోజే విద్యార్థులకు అవసరమైన మెటీరియల్ అందుబాటులోకి రానుంది.

**- ప్రారంభమైన విద్యాసంవత్సరం..**

జిల్లా వ్యాప్తంగా 2026-27 నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వివిధ మండలాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు తెరుచుకోవడంతో బడుల ముందు సందడి కనిపించనుంది. విద్యారంగంలో ఎన్నో సవాళ్లు ఉన్నా ఈసారి ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకుంది. జిల్లాలోని విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు సకాలంలో సరఫరా అయ్యాయి. మారుమూల గిరిజన గ్రామాల్లో కూడా మొదటి రోజే పిల్లల చేతుల్లో పుస్తకాలు కనిపించనున్నాయి. వివిధ పాఠశాలల్లో మొదటి రోజు టీచర్లు చిన్నారులకు పూలతో స్వాగతం పలుకనున్నారు. ఈ విద్యా సంవత్సరానికి జిల్లా విద్యాశాఖ కూడా సిద్ధమైంది. ప్రభుత్వం ఇచ్చిన పాఠశాల క్యాలెండర్ ప్రకారం ముందుకు సాగేందుకు సిద్ధమయ్యారు. గత ఏడాది జిల్లా పది ఫలితాలు మెరుగ్గా రావడంతో ఈసారి మరింత మంచి ఫలితాలు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉపాధ్యాయులకు కొత్త కార్యాచరణ ప్రణాళికలు అందించారు. వాటిని కట్టుదిట్టంగా అమలు చేసేందుకు డీఈఓ బృందం స్కూళ్ల చుట్టూ తిరుగుతోంది. విద్యా సంవత్సరం మొదటి రోజు నుంచే అధికారులు ఫీల్డ్ విజిట్‌లు చేయనున్నారు. బోధనలో నాణ్యత పెంచడమే లక్ష్యంగా టీచర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వనున్నారు. భూపాలపల్లి జిల్లాలో బడి మొదటి గంటతోనే వేలాది కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురించనున్నాయి.

# సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులుగా భూక్య మైబుసింగ్ రాథోడ్



**చెన్నారావుపేట, జూన్ 14( జనం సాక్షి:** సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడిగా చెరువు కొమ్ము తండా గ్రామ సర్పంచ్ భూక్య మైబు సింగ్ రాథోడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ తెలిపారు. ఆదివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో సర్పంచుల ఫోరమ్ మండల కమిటీని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడిగా భూక్య మైబుసింగ్ రాథోడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో మండలంలోని ఆయా గ్రామాల సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి సహకరించిన కాంగ్రెస్ మండల కమిటీకి ఆయా గ్రామాల సర్పంచులకు ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యక్షులుగా మైథం రాకేష్, ప్రధాన కార్యదర్శిగా కుసుమ సతీష్, కోశాధికారిగా బుర్ర సుదర్శన్ గౌడ్, కార్యదర్శిగా మాలోత్ రాంచందర్, సలహాదారులుగా పురం అనిత రాంబాబు, కంది శ్వేత క్రిష్ణ చైతన్య రెడ్డి, కన్వీనర్లు గా గూడ సంధ్య మహేందర్, లావుడ్యా తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా జినుకల కనకమల్లు, బోడ రవి, లావుడ్యా చందు, దారవత్ రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కంది కృష్ణ చైతన్య రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, ఉప సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# సోషలిజం ద్వారానే సమాజ మార్పు సాధ్యం

**• ఈ దోపిడీ ఉన్నంతకాలం ఎర్రజెండా సజీవంగానే ఉంటుంది • సిపిఎం రాష్ట్ర నాయకులు పిట్టల రవి**




**బచ్చన్నపేట జూన్ 14 ( జనం సాక్షి):** సమాజ మార్పు సోషలిజం ద్వారానే సాధ్యమని ఈ దోపిడీ ఉన్నంతకాలం ఎర్ర జెండా సజీవంగా ప్రజల మధ్యనే ఉంటుందని సిపిఎం రాష్ట్ర నాయకులు పిట్టల రవి అన్నారు . బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఎస్వీ ఫంక్షన్ హాల్ లో సిపిఎం జనగామ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు రెండవ రోజు జరిగినాయి ప్రిన్సిపాల్ గా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ వ్యవహరించారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర ఆవశ్యకత అనే అంశంపై సిపిఎం రాష్ట్ర నాయకులు క్లాస్ బోధించి అనంతరం వారు మాట్లాడుతూ ఈ దోపిడీ ఉన్నంతకాలం ఎర్రజెండా ప్రజల కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటుందన్నారు. ఎర్రజెండాతో పెట్టుకున్న వారు కాలగర్భంలో కలిసిపోయిన ఘటనలు అనేకం ఉన్నాయన్నారు. రాబోవు కాలం అంతా ఎర్ర జెండా రాజ్యమే అని వారన్నారు. ఆనాటి అమరవీరుల త్యాగాలను వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించడం కోసం ఈ శిక్షణా తరగతులు జరుపుతారు అన్నారు. రెండవ పూట క్లాసును సిపిఎం రాష్ట్ర నాయకులు మూడా శోభన్ నాయక్ బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక రైతు, కూలీ, వ్యతిరేక 4 లేబర్ కోడ్, విద్యుత్ సవరణ చట్టం, విబిజి రామ్ జి వంటి చట్టాలను తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కుట్ర బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు. దేశ సంపద పకృతి వనరులు ప్రభుత్వ రంగ సంస్థలన్నీ లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని ఆదాయం అంబానీలకు గుమ్మరించి ప్రజలపై అధిక పన్నులు భారాలు మోపుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి ఎండి అజారుద్దీన్ భూక్య చందు నాయక్ మండల కమిటీ సభ్యులు బండకింది బాల నారాయణ బైరగోని బలరాములు పర్వతం నర్సింలు తాడెం రాములు ఇంజ ఎల్లయ్య రామగళ్ళ అశోక్ కనకయ్య సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడికి సన్మానం



**చెన్నారావుపేట, జూన్ 14( జనం సాక్షి:)** ఉప సర్పంచ్ల ఫోరం నర్సంపేట మండల అధ్యక్షుడిగా ఎన్నికైన పాత ముగ్ధంపురం గ్రామ ఉప సర్పంచ్ అలువాల శ్రీనివాస్ ను చెన్నారావుపేట ఎంసిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆదివారం శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువా కప్పి ఘనంగా సన్మానోత్సవం చేశారు.

# రక్త దానం చేయండి ప్రాణ దాతలు అవ్వండి



**నర్సంపేట జూన్ 14( జనం సాక్షి)** జిల్లా ఏరియా ప్రభుత్వ హాస్పిటల్‌లో జూన్ 14న రక్తదానం నిర్వహించారు ఏ. ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్. ఆదివారం మాట్లాడుతూ,వేసవి కాలంలో రక్త నిల్వలు తగ్గుతున్న క్రమంలో యువత రక్తదానంలో ముందుండాలన్నారు. మీరు చేసిన రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న మరొకరికి ప్రాణాధాతలుగా నిలుస్తారన్నారు. సంస్థ కార్యదర్శి తంగెళ్ల రవికాంత్,వానరాసీ శ్రీనివాస్ లు రక్తదానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక ,కన్స్యూమర్ ఫోరం జిల్లా అధ్యక్షుడు గిరిగాని సుదర్శన్ గౌడ్,స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, ఆజాద్ యూత్ క్లబ్ బాధ్యులు అబోతు రాజు, పాక ప్రవీణ్, వెంకటాచారి, బ్లడ్ బ్యాంక్ సూపర్వైజర్ శ్రీనివాస్, టెక్నీషియన్ వీరన్న,శోభా తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ఇంటిపై పడిన లారీ

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర**



**రేగొండ జూన్ 14(జనం సాక్షి):** జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామం వద్ద రేగొండ నుంచి చిట్యాల వైపు వెళ్తున్న ఓ లారీ ఆదివారం అదుపుతప్పి ప్రమాదవశాత్తు గ్రామంలోని బింగి బిక్షపతి ఇంటిపై పడింది. ఈ ప్రమాదంలో ఇంటికి తీవ్ర నష్టం సంభవించింది. విషయం తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం పోలీసు అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామస్తులతో మాట్లాడి ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరట కలిగించే విషయమని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,అధిక లోడుతో ప్రయాణించే వాహనాల డ్రైవర్లు గ్రామాల గుండా వెళ్లేటప్పుడు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గోవింద్‌పూర్‌లో గాలివాన బీభత్సం

## మారిన వాతావరణం,తీవ్ర నష్టం



**నెరడిగొండ జూన్14(జనంసాక్షి):** మండలంలోని గోవింద్ పూర్ తోపాటు పరిసర ప్రాంతాల్లో ఒక్కసారిగా వాతావరణంమారిపోయింది.ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం ముంచెత్తింది. వానతో పాటు వీచిన బలమైన గాలులు గోవింద్ పూర్ గ్రామాన్ని అతలాకుతలం చేశాయి. ఈ హఠాత్ పరిణామానికి ప్రజలు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గాలివాన తీవ్రతకు పలు ప్రాంతంలోని రహదారులపై, చెట్లు,పెద్ద పెద్ద కొమ్మలు విరిగిపడ్డాయి.ఇంటి పైకప్పు లు గాల్లోకి లేచిపోయాయి. బలమైన గాలుల కారణంగా విద్యుత్ తీగలు తెగిపడటం,స్తంభాలు వంగి విరిగిపోవడంతో చుట్టు పక్కల గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రోడ్లపై చెట్లు విరిగిపడటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గ్రామ ప్రజలు ఆందోళన-ఈ అకాల గాలివాన స్థానిక గ్రామ ప్రజలకు కోలుకోలేని దెబ్బ తీసింది.ఇంట్లో ఉన్న నిత్యావసర వస్తువులు సరుకులుతడిసిముద్దవడంతో ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాథోడ్ నీలబాయి,ఆడే సక్కారాం జాధవ్ భీంరావు ఆడే పరశురాం అను కొందరరి ఇళ్లపై రేకులు కొట్టుకు పోవడంతో పేద ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు.సంబంధిత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని స్థానిక సర్పంచి ప్రజలు కోరుతున్నారు.

# లాడ్జిలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీసీఎస్ పోలీసులు

- రిజిస్టర్లు, సీసీ కెమెరాలు పరిశీలన
- నిబంధనలు తప్పితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని లాడ్జిల్లో సీసీఎస్ పోలీసులు ఊహించని విధంగా దాడి చేశారు. ఆదివారం తెల్లవారుజామున సీసీఎస్ పోలీసులు పలు లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదేశాలతో సీసీఎస్ సీఐ రమేష్ నేతృత్వంలో నిర్వహించిన ఈ తనిఖీలలో ముందుగా లాడ్జిలలో అతిథుల రిజిస్టర్లు పరిశీలించారు. సీసీ కెమెరాలు పని చేస్తున్నాయో లేదో చెక్ చేశారు. బస చేస్తున్న వ్యక్తుల వివరాలు కూడా క్రాస్ వెరిఫై చేశారు. లాడ్జిలకు వచ్చే ప్రతి వ్యక్తి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని నిర్వాహకులకు పోలీసులు స్పష్టం చేశారు. ఆధార్ కార్డు వివరాలు, రాకపోకల సమయాలు రిజిస్టర్‌లో రాయాలని ఆదేశించారు. నిబంధనలు పాటించని లాడ్జిలపై చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ రమేష్ హెచ్చరించారు. ప్రజా భద్రత దృష్ట్యా, నేరాల నియంత్రణ కోసం ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. జిల్లా కేంద్రంలో అనుమానాస్పద కార్యకలాపాలు అరికట్టేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని, లాడ్జి నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి,జూన్ 14 (జనంసాక్షి):** మండలంలోని వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి భూక్య యకూబ్ అనారోగ్యంతో మరణించగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్,సర్పంచ్ లు చిన్నపాక రాంబాబు,గుగులోత్ రమేష్,గ్రామ పార్టీ ఇంచార్జి నలామాస సారయ్య,మాజీ సర్పంచ్ లు గూబ ఎల్లయ్య,నాయకులు రాఘవ రెడ్డి,జగన్,గుగులోత్ గౌస్,ఎనగందుల సామ్రాట్,బాలు నాయక్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పుర ఆదాయానికి నాయకులే అవరోధులు

- రోడ్ల ఆక్రమించిన నోరు మెదపరేం
- థాయ్ బజార్ ఏర్పాటుతో అదనపు ఆదాయం
- టీ,టిఫిన్ స్టాల్స్ కిరాయి దుకాణాలకే!
- లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి




**డోర్నకల్,14 జూన్ :జనంసాక్షి** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మున్సిపాలిటీగా ఏర్పడి ఏడేండ్లు గడిచిన ఆదాయం అంతంత మాత్రంగానే ఉంది.జిల్లాలో అత్యంత వెనుకబడిన మున్సిపాలిటీగా ప్రథమ స్థానంలో నిలుస్తుంది.కొద్దికాలంలోనే 14 మంది కమిషనర్లు బదిలీలపై వెళ్లడం గమనర్హం.మొదటి మెయిన్ రోడ్డు,మురికి కాలువలపై టీ,టిఫిన్,జ్యూస్ పాయింట్ ల నిర్వాహకుల నుంచి పక్కనే ఉండే దుకాణ యజమానులు నెలల చొప్పున వేలల్లో కిరాయిలు వసూలు చేస్తుండడం బహిరంగ రహస్యమే.గత పాలకవర్గ హయాంలో అధికారులు రోడ్లు,మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపునకు ఉపక్రమించినప్పటికీ అప్పటి ప్రజాప్రతినిధులు ఆయా అధికారులపై ఒత్తిడి తెచ్చి ఆక్రమణదారులకు పరోక్షంగా సహకరించారు.పుర అభివృద్ధి,ఆదాయం,ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించాల్సిన నాయకులే అవరోదులుగా మారారని పలువురు ఆరోపించారు.అలాగే కూరగాయ గంపలతో రోడ్డుకు ఇరువైపులా విక్రయాలు జరుగుతుండడం ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.పక్క మున్సిపాలిటీ మాదిరిగా థాయ్ బజార్ టెండర్ నిర్వహించడం ద్వారా పురపాలకకు మరింత ఆదాయం సమకూరే అవకాశం ఉందని అభివృద్ధికాంక్షకులు భావిస్తున్నారు.ప్రస్తుత పాలకులు, అధికారులు సమన్వయంతో ఆక్రమణలను తొలగించి, చిరు వ్యాపారుల కష్టార్జితం ఆయా దుకాణదారులకు చెందకుండా పుర ఆదాయాన్ని పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.మున్సిపల్ సిబ్బందికి సకాలంలో వేతనాలు అందించే వెసులుబాటు కలుగుతుందని సూచిస్తున్నారు.తక్షణమే స్పందించి అభివృద్ధి, ఆదాయానికి కృషి చేయాలని కోరుతున్నారు.ఇదే విషయమై ప్రస్తుత మున్సిపాలిటీ చైర్ పర్సన్ కొండేటి రాజకుమారి హరినాథ్,కౌన్సిలర్ సువర్ణ హరికృష్ణ దృష్టికి జనంసాక్షి తీసుకువెళ్లగా త్వరలోనే విధివిధానాలు ఖరారు చేసి పురపాలక ఆదాయం పెంచుటకు కృషి చేయనున్నట్లు వెల్లడించారు.

# మైనర్ బాలిక అఘాయిత్యానికి కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

## తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంగెం రమేష్



**చెన్నారావుపేట, జూన్ 14( జనం సాక్షి):** మైనర్ బాలిక అఘాయిత్యానికి కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంగెం రమేష్ డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా తల్లంపాడు గ్రామానికి చెందిన మైనర్ బాలిక అమ్మమ్మ ఇంటికి రాగా తోటి పిల్లలతో ఆడుకుంటుండగా పక్క ఫ్లాట్ లో ఉన్న గౌస్ పాషా అమ్మాయిపై అగాయిత్యానికి పాల్పడి నాలుగవ ఫ్లోర్ నుండి అమ్మాయిని కిందకి తోసివేయడం జరిగిందన్నారు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంగెం రమేష్ బాధితురాలిని, ఆమె కుటుంబ సభ్యులను ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. అలాగే బాలిక ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అన్నివిధాలుగా అండగా ఉంటుందన్నారు. మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటనను సభ్య సమాజం తీవ్రంగా ఖండించాలన్నారు. ఇటువంటి సంఘటనలు సమాజాన్ని తలదించుకునేలా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు రాష్ట్ర వ్యాప్తంగా తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని అలాగే ఘటనకు బాధ్యుడైన నిందితుడిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అంతేకాక ఈకేసు విచారణను వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని బాధిత బాలికకు, ఆమె కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పించి పూర్తి న్యాయం చేయాలని కోరారు.

# రైతులు ప్రభుత్వ ఆమోదం పొందిన విత్తనాలనే కొనుగోలు చేయాలి

## - పువ్వాటి హరికృష్ణ



**చిట్యాల, జూన్ 14( జనం సాక్షి):** రైతులు ప్రభుత్వం ఆమోదించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని ఫర్టిలైజర్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు పువ్వాటి హరికృష్ణ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు చిట్యాల మండల వ్యాప్తంగా ఉన్న లైసెన్స్ ఫర్టిలైజర్ షాప్ యజమానుల నుండి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ప్రభుత్వ ఆమోదితం పొందిన విత్తనాల్ని కొనుగోలు చేయాలని నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి ఇబ్బందులు ఎదుర్కోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆమోదం పొందిన విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు అవి సరిగా దిగుబడి రానిపక్షంలో దాని పూర్తి బాధ్యత ఉత్పత్తి చేసిన కంపెనీలదే ఉంటుందని సరైన దిగుబడి రానప్పుడు మొలకలు సరిగా మొలకెత్తినప్పుడు షాపు యజమానుల కంపెనీ డీలర్లను పిలిపిస్తారు. దానికి సంబంధించిన నష్టం విత్తనం వల్ల జరిగినప్పుడు కంపెనీ ధ్రువీకరించి నష్టపరిహారం ఏదైనా ఉంటే కంపెనీ చెల్లిస్తుందని మండల వ్యాప్తంగా ఉన్న ఫర్టిలైజర్ షాపుల యజమానులకు ఎలాంటి సంబంధం ఉండదని విజ్ఞప్తి చేశారు. ఫర్టిలైట్ షాప్ యజమానులు కూడా నకిలీ విత్తనాలను రైతులకు అమ్మకుండా ప్రభుత్వ ఆమోదం పొందిన విత్తనాలనే అమ్మాలని విజ్ఞప్తి చేశారు.సరియైన దిగుబడి రానప్పుడు, విత్తనాలు సరిగ్గా మొలకెత్తనప్పుడు లేదా నకిలీవని తేలినప్పుడు ఆ నష్టానికి విత్తనాలు ఉత్పత్తి చేసిన కంపెనీ విత్తనాలు విక్రయించిన డీలర్లే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.డీలర్లు ప్రభుత్వం అనుమతించిన కంపెనీల విత్తనాలను మాత్రమే విక్రయించాలి. విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రైతులకు తప్పనిసరిగా బిల్లు లేదా రసీదు ఇవ్వాలి రైతులు తప్పనిసరిగా రసీదు అడివి తీసుకోవాలి. విత్తనాల మొలకెత్తే శాతం , జన్యుపరమైన స్వచ్ఛత వంటి వాటికి కంపెనీయే పూర్తి బాధ్యత వహిస్తుంది. నకిలీ లేదా నాసిరకం విత్తనాల వల్ల రైతులకు పంట నష్టం జరిగితే, కంపెనీలు రైతులకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది.డీలర్ ఇచ్చిన బిల్లు,విత్తనాల ప్యాకెట్ ఆధారంగా, మోసపోయిన రైతులు "వినియోగదారుల రక్షణ చట్టం కింద పరిహారం కోసం కేసు వేయవచ్చు.లేదా సేల్స్ ఇన్సపెక్టర్ కు ఫిర్యాదు చేసే అధికారం రైతులకు ఉంటుందన్నారు.రైతులకు సరైన దిగుబడి రాకపోతే వెంటనే జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు లేదా మండల వ్యవసాయ అధికారికి (రాజూా) ఫిర్యాదు చేయాలి. రైతులకు వ్యవసాయం, విత్తనాలకు సంబంధించిన ఏవైనా సందేహాలు లేదా సలహాలు కావాలంటే రైతునేస్తం వ్యవసాయ అధికారులను సంప్రదించవచ్చు సలహాలు తీసుకోవచ్చు. అంతేగాని ఫర్టిలైజర్స్ ఫస్టిసైడ్స్ షాపుల యజమానులకు ఎలాంటి బాధ్యత ఉండదని విజ్ఞప్తి చేశారు రైతులు ఇది గమనించి తప్పనిసరిగా ప్రభుత్వ ఆమోదం పొందిన విత్తనాలను కొనుగోలు చేయాలని అది కూడా ప్రభుత్వం లైసెన్స్ ఉన్న షాపుల వద్దనే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

### వేసవి క్రికెట్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు

# సర్టిఫికెట్లు అందజేసిన డాక్టర్.పుల్లూరి శ్రీనివాస్ గౌడ్

**నర్సంపేట. జూన్ 14 (జనం సాక్షి)** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వారి సౌజన్యంతో వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అనుమతితో వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెలక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్. ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని గీతాంజలి డిజి ప్రైమరీ స్కూల్లో నిర్వహించిన వేసవి ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం ముగియడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెలక్షన్ కమిటీ చైర్మన్, వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్సార్ యూనివర్సిటీ, వాకర్స్ ఇంటర్నేషనల్ 303 గవర్నర్ డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్. పాల్గొని క్యాంపులో పాల్గొన్న క్రికెట్ క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత నెల రోజులుగా నిర్వహించిన ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ.. భవిష్యత్తులో ఈ యొక్క శిక్షణ శిబిరాన్ని ప్రతిరోజు నిర్వహించేల హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ తో సంప్రదింపులు జరుపుతున్నామని నర్సంపేట ప్రాంతంలోని క్రీడాకారులు మరియు క్రీడారంగం అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలు అయినా అందిస్తానని క్రీడాకారులు ఇలాంటి శిక్షణ శిబిరాలను ఉపయోగించుకొని భవిష్యత్తులో క్రమశిక్షణ గల ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని నర్సంపేట ప్రాంతానికి, రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించే స్పోర్ట్స్ కూడా లోని 2% రిజర్వేషన్లు వినియోగించుకొని ప్రభుత్వ ఉద్యోగాలలో



ఉపాధి పొందాలని తెలియజేశారు.. గత నెల రోజులుగా క్రికెట్ శిక్షణ శిబిరం నిర్వహించుకోవడానికి క్రీడ మైదానాన్ని అందించినటువంటి గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు. కృతజ్ఞతలు తెలియజేస్తూ ఒక శిక్షణ శిబిరాన్ని క్రమశిక్షణతో నిర్వహించిన కోవచ్చు నరేందర్ అభినందించారు. ఈ యొక్క కార్యక్రమంలో వరంగల్ జిల్లా వ్యామ విద్య ఉపాధ్యాయ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి గూడెపు బిక్షపతి. వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, నర్సంపేట డివిజన్ వ్యాయామ విద్య ఉపాద్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి గుండేటి రవీందర్ గౌడ్. నర్సంపేట డివిజన్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షులు కందుల స్వామి గౌడ్. నర్సంపేట స్టేడియం ఇన్చార్జి కబడ్డీ కోచ్ యాట రవికుమార్. ముదిరాజ్, నర్సంపేట డివిజన్ జనసేన పార్టీ ఇంచార్జ్ శివ కోటి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్, మరియు క్రీడాకారుల తల్లిదండ్రులు అయినటువంటి కృష్ణమూర్తి, శ్యామ్ యాదవ్ , మరియు దాదాపు 80 మంది క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# గోళీల ఆటలో సందడి చేసిన యువత



**పర్వతగిరి (కల్లెడ):జున్ 14 జనం సాక్షి** ఆధునిక కాలంలో స్మార్ట్‌ఫోన్ గేమ్‌లు, ఆన్‌లైన్ ఆటల జోరు పెరిగిపోయిన ఈ రోజుల్లో, వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో శతాబ్దాల నాటి మన పురాతన గ్రామీణ క్రీడ 'గోళీల ఆట' మళ్లీ ప్రాణం పోసుకుంది.ఆదివారం నాడు గ్రామ పరిసరాల్లోని యువ నాయకులు మాజీ వైస్ ఎంపిపి ఎర్రబెల్లి రాజేశ్వరరావు స్వస్థలంలో స్థానిక యువకులు, బాలురు కలిసి ఎంతో ఉత్సాహంగా గోళీల ఆట ఆడుతూ కనిపించారు.మాయమవుతున్న పాత జ్ఞాపకాలు ఒకప్పుడు పల్లెల్లో ప్రతి వీధిలోనూ పిల్లలు ఎంతో ఇష్టంగా ఆడే ఈ ఆటలు నేటి డిజిటల్ యుగంలో పూర్తిగా కనుమరుగవుతున్నాయి.నేటి తరం పిల్లలకు ఈ ఆటల గురించి కనీస అవగాహన కూడా లేకుండా పోతోంది.ఇలాంటి తరుణంలో కల్లెడ గ్రామ యువకులు నేలపైన గుంతలు తీసి, సాంప్రదాయ పద్ధతిలో గోళీలను గురిచూసి కొడుతూ పాత రోజులను గుర్తుచేసుకున్నారు.

శారీరక, మానసిక వికాసానికి తోడ్పడే ఆటలు ఈ సందర్భంగా ఆటలో పాల్గొన్న యువకులు మాట్లాడుతూ.. "స్మార్ట్‌ఫోన్‌లకు బానిసలై సమయాన్ని వృథా చేసుకునే కంటే,ఇలాంటి సాంప్రదాయ ఆటలు ఆడటం వల్ల ఏకాగ్రత పెరుగుతుంది.స్నేహితుల మధ్య ఆత్మీయత పెంపొందడంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుంది" అని తెలిపారు. గ్రామంలో యువకులు ఇలా ఉత్సాహంగా పురాతన ఆటలు ఆడటం చూసి పెద్దలు సైతం తమ చిన్ననాటి రోజులను గుర్తుచేసుకుని ఆనందం వ్యక్తం చేశారు.మన సంస్కృతిని,గ్రామీణ క్రీడలను కాపాడుకోవడానికి ఇలాంటి ప్రయత్నాలు ఎంతో అవసరమని గ్రామస్థులు కొనియాడారు.ఈ ఆటలో ముంజ శ్రావణ్ గౌడ్, ఎర్రబెల్లి శ్రేయాన్ రాజేశ్వరరావు రావు, హాంజద్ పాష,ముదురకోల రాజు,వడ్లకోండ రంజీత్,దోమ్మటి భరత్,ముంజాల అరవింద్,ముదురకోల శ్రీకాంత్, మధు, మల్లేష్ లతో పాటు తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు

### సర్పంచ్‌లు జంగిడి శ్రీనివాస్,బండి స్వామి

**మల్హర్,జూన్14(జనంసాక్షి)** మండలంలోని తాడిచర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో, ఎడ్లపల్లి గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల,మోడల్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి పాఠశాలలో ప్రవేట్ పాఠశాలలో లేనివి,ప్రభుత్వపాఠశాలలోఅనేకసదుపాయాలు,వసతులున్నాయి.బాల, బాలికలకు విడి విడిగా టాయిలెట్స్,శుభ్రమైన తాగునీరు, ప్రతి క్లాస్ రూములో పిల్లలకు కూర్చోవడానికి బెంచెస్,టేబుల్స్,కుర్చీలు కల్పించడం జరిగింది. తల్లిదండ్రులు ఇబ్బంది పడకుండా ప్రతి విద్యార్థులకు ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకొని పోషక ఆహారం కూడా అందించడం జరుగుతుంది.ఉదయం 10 గంటలకు రాగి జావా, మధ్యాహ్నము రుచికరమైన భోజనము, గుడ్లు,పండ్లు ఏర్పాటు చేస్తున్నారు. చదువుకు కావలసిన ప్రతిదీ పలక, చదువుకు కావలసిన ప్రతి బుక్స్ ఉచితంగా ప్రభుత్వం కల్పిస్తున్నది. ప్రతి విద్యార్థికి యూనిఫామ్ బాయ్స్,గర్ల్స్ కు తగ్గట్టుగా ఉచితంగా అందిస్తుంది. ప్రతి క్లాసులో డిజిటల్ కీబోర్డుతో చేస్తున్నది. కంప్యూటర్ క్లాసెస్



ఏర్పాటు చేస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలో అధ్యాపకులు ప్రతి విద్యార్థికి వారికి అర్థమయ్యేలా బోధన చేస్తున్నారు. విద్యార్థులకు ఆట, పాటలు, క్రీడలతో సహా అన్ని నేర్పించు చూ ఉత్సాహంగా చూసుకుంటున్నారు అని ఎడ్ల పల్లి గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్, తాడిచర్ల గ్రామ సర్పంచ్ బండి స్వామి పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అనే నినాదంతో ప్రతి ఒక్క కుటుంబము లో ఐదు సంవత్సరాల దాటిన ప్రతి బాలలను, బాలికలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించగలరని అన్నారు.

# క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లాలి

- ములుగులో ఘనంగా ఖేలో ఇండియా అస్మిత బాలికల సైక్లింగ్ పోటీలు
- జెండా ఊపి ప్రారంభించిన సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్



**ములుగు,జూన్14(జనం సాక్షి):-** క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని సైక్లింగ్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు,రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. ఆదివారం ఉదయం ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన అస్మిత బాలికల సైక్లింగ్ పోటీలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన యువతులు, విద్యార్థినిలు ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ పోటీల్లో సీనియర్ కేటగిరి విభాగంలో సంగీత, జూనియర్ విభాగంలో సుమన శ్రీ అత్యంత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. కాగా,వారికి సైకిల్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ మెమెంటోలు అందజేయడంతో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బాదం ప్రవీణ్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత క్రీడల వైపు ఆసక్తి పెంచుకుని శారీరక, మానసిక దృఢత్వాన్ని సాధించాలని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని,క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లాలని ఆయన సూచించారు.సైక్లింగ్ ఆరోగ్యానికి మేలు చేయడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని అన్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి మరింత మంది క్రీడాకారులు ముందుకు వచ్చి జిల్లా,రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు.పోటీల నిర్వహణలో భాగంగా పాల్గొన్న క్రీడాకారులకు నిర్వాహకులు అవసరమైన సూచనలు అందించారు.పోటీలను విజయవంతం చేయడంలో కోచ్‌లు, వాలంటీర్లు,క్రీడా సంఘాల ప్రతినిధులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పోరిక అసిలాల్, కోచ్ శ్రీరామ్ క్రీడాకారులు, యువజన సంఘాల ప్రతినిధులు,పోలీసు అధికారులు,108 సిబ్బంది, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య హోటల్.. అమ్మ ప్రారంభోత్సవం

- కమ్మని రుచులకు కేరాఫ్ అడ్రస్
- రండి.. రుచించండి.. మమ్మల్ని ఆశీర్వదించండి



**డోర్నకల్:14 జూన్( జనం సాక్షి )** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్: అమ్మ చేతి వంట" రుచులను తలపించేలా.. సరికొత్త రుచుల సమాహారంతో పట్టణంలోనే పాత గ్రామపంచాయతీ ఆఫీస్ కు ఎదురుగా ఐక్య ఫ్యామిలీ రెస్టారెంట్ గ్రాండ్ ఓపెనింగ్ జరిగింది.విశిష్ట అతిథులు పురపాలక చైర్ పర్సన్ కొండేటి రాజకుమారి హరినాథ్,వైస్ చైర్ పర్సన్ మాద లావణ్య శ్రీనివాస్,కౌన్సిలర్ సువర్ణ హరికృష్ణ విచ్చేసి ప్రారంభోత్సవం జరిపించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. విద్యను అభ్యసించిన యువత వ్యాపార రంగాల్లో అడుగుపెట్టడం అభివృద్ధికి నాంది అని అభివర్ణించారు.అలాగే రాయల్ యూత్ ఐక్యరాజు,వినయ్ హోటల్ ప్రత్యేకతలను పంచుకున్నారు.అచ్చమైన అమ్మ చేతి వంటకాలు సంప్రదాయ,నాణ్యమైన పదార్థాలతో తయారీ చేస్తున్నట్లు తెలిపారు.పరిశుభ్రమైన వాతావరణంలో వినియోగదారుల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు.ఖమ్మం నగర కమ్మని రుచులు,రీజనబుల్ ధరలకు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటాయని తెలిపారు.అద్భుతమైన సర్వీస్ తో మిమ్ములను మనసారా ఆకట్టుకునేలా మా సేవలు ఉండనున్నట్లు తెలియజేశారు.ఇరానీ చాయ్,టిఫిన్,చైనీస్ నూడిల్స్ కూరగాయల భోజనం,హైదరాబాద్ దమ్ బిర్యాని,చికెన్‌తో పలు రకాల వెరైటీస్,ఆర్డర్లపై క్యాటరింగ్ సౌకర్యం ఉన్నట్లు తెలిపారు..

# రైల్వే రక్షణ సరే.. పట్టణ ప్రజల పరిస్థితేంటి

- వానాకాలం వరదలతో ఊర్ల మునక!
- పాలకుల అప్రమత్తతే ప్రజలకు రక్షణ
- అలసత్వం వహిస్తే తగిన మూల్యం తప్పదు





**డోర్నకల్:14 జూన్ (జనంసాక్షి)** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ గత ఏడాది సెప్టెంబరు మాసంలో కురిసిన భారీ వర్షాలకు డోర్నకల్ రైల్వే జంక్షన్ తో పాటు లోతట్టు జనావాసాలు నీట మునిగిన విషయం తెలిసిందే.రైల్వే స్టేషన్ జలమయం కావడంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో రైల్వే అధికారులు,జిల్లా కలెక్టర్,ఎస్పీ క్షేత్రస్థాయిలో పర్యటించి యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చారు.గత అనుభవాల దృష్ట్యా రైల్వే అధికారులు వరద నీరు రైల్వే పరిసరాలకు తాకకుండా ఎత్తైన కాంక్రీట్ గోడ నిర్మాణ పనులు చేపట్టారు.దీంతో ఎగువ నుంచి వచ్చే వరద నీరు జైపురం,కిరీటపురం,న్యూ నెహ్రూ స్ట్రీట్,సిగ్నల్ తండా ఏరియాలో ముంపుకు గురయ్యే ప్రమాదం పొంచి ఉంది.రాబోయే వరద ముంపును తప్పించుటకు కొర్లకుంట కాలవను శుభ్రపరిచి వరద ముప్పు తప్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.తక్షణమే పాలకవర్గం,అధికారులు దృష్టి సారించాలని జనంసాక్షి ప్రతినిధి ద్వారా తెలియజేస్తున్నారు.

# ప్రీ ప్రైమరీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**పర్వతగిరి జూన్ 14 (జనం సాక్షి)** పర్వతగిరి మండలంలోని పర్వతగిరి, అన్నారం, కొంకపాక, ఏనుగల్ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ మరియు ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ బిక్షపతి తెలిపారు ఇన్స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్ ఆయా పోస్ట్ కు ఏడవ తరగతి అర్హత అని జనరల్ అభ్యర్థులకు 18 నుండి 44 సంవత్సరాల వయస్సు ఎస్సీ ఎస్టీ ఏస్ అభ్యర్థులకు 5 సంవత్సరాలు ఎక్స్ సర్వీస్ వ్యక్తులకు 3 సంవత్సరాలు దివ్యాంగులకు 10 సంవత్సరాల వయస్సు సడలింపు తో అర్హులు అని తెలిపారు స్థానికత మరియు మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిక చేయడం జరుగునని తెలిపారు. అప్లై చేసుకునే అభ్యర్థులు ఈనెల 19వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు తమ దరఖాస్తులను పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

# శ్రీరాంపూర్ ఉపరితల గని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం శ్రీరాంపూర్ ఉపరితల గనిని సందర్శించారు.ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఉపరితల గని వ్యూ పాయింట్ వద్ద మొక్కను నాటి గని కార్యకలాపాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,పోటీ మార్కెట్ పరిస్థితుల్లో సంస్థ మరింత బలోపేతం కావాలంటే నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలని,భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ ఉత్పత్తి కార్యకలాపాలను కొనసాగించాలని స్పష్టం చేశారు.ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవడం ద్వారా సింగరేణికి మరో వందేళ్లపాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.సంస్థ లాభదాయకత,పోటీతత్వ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు సమష్టిగా కృషి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,ఎమ్మెల్సీ దండే విఠల్,సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ,కె.వెంకటేశ్వర్లు,గౌతమ్ పోట్రు,ఈడీ కోల్ మూవ్‌మెంట్ బి. వెంకన్న,కో-ఆర్డినేషన్,మార్కెటింగ్ జీఎం టి.శ్రీనివాస్,ఏరియా జీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో ఘనంగా రక్తదాన దినోత్సవం

## ర్యాలీ ప్రారంభించిన డిఎంహెచ్వో రాంకుమార్



**హనుమకొండ ప్రతినిధి జూలై 14 (జనం సాక్షి) :** ప్రజలకు రక్తదానం యొక్క ప్రాముఖ్యతను , ఆవశ్యకతను వివరించడం ద్వారా ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేయడాని కి వారు ముందుకు వచ్చేలా మనందరం కలిసికట్టుగా కృషి చేయాలని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్ .డి .రాంకుమార్ సూచించారు.ఆదివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి హనుమకొండ నుంచి నిర్వహించిన ర్యాలీని సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి తో కలిసి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం బ్లడ్ బ్యాంక్ ఎదురుగా వైద్య ఆరోగ్య సిబ్బంది, శిక్షణలో ఉన్న విద్యార్థులతో కలిసి రక్తదాతల దినోత్సవం సందర్భంగా తాము రక్త దానం చేయడమే కాకుండా తమ స్నేహితులు బంధువులు మరియు క్షేత్రస్థాయిలో ప్రజలలో రక్తదాన ఆవశ్యకతను గురించి అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం "మానవత్వం యొక్క ఒక చుక్క - రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి "అనే నినాదంతో ప్రజల లోకెళ్ళి రక్తదాన ఆవశ్యకతను వివరిస్తూ వారికి ఏమైనా అపోహలు , అనుమానాలు ఉంటే వాటిని నివృత్తిచేయాలన్నారు. ముఖ్యంగా యువతను రక్తదానం పట్ల చైతన్య పరచాలని,రక్తదానానికి ముందుకొచ్చిన వారికి అవసరమైన అన్ని పరీక్షలు చేసిన తర్వాతనే వారినుండి రక్తం సేకరించడం జరుగుతుందని తెలియజేయాలనారు.మన దేశ జనాభాలో ఒక శాతం మంది రక్తదానం తరచుగా చేస్తే కొరత ఉండదన్నారు.జిఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వైద్యాధికారులు , ఏఎన్ఎంలు గర్భిణీ స్త్రీలకు రక్తహీనత లోపాన్ని గుర్తించి తగిన ఫాలోఅప్ సేవలు అందించాలని, హై రిస్క్ గర్భిణీ స్త్రీలకు ,అలాగే సీ సెక్షన్ సమయంలో రక్తం యొక్క అవసరం చాలా ఉంటుందన్నారు. అనంతరం బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేసినటువంటి వారికి డి.ఎమ్ హెచ్.ఓ మరియు సూపర్నెంట్ గారు సర్టిఫికెట్ అందించడం జరిగింది. 49 సార్లు రక్తదానం చేసిన హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి సందెల శ్రీనివాస్ ను ఈ సందర్భంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ టి మదన్మోహన్రావు, మాతా శిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ రుబీనా ఆఫ్ రోజ్, బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డాక్టర్ నిఖిల, డాక్టర్ అనిల్, డాక్టర్ గీత డెమో వి అశోక్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి ఎస్ శ్రీనివాస్, డిపిఓ రుక్మొద్దీన్ , డిపిఎమ్ఓ దేవి సింగ్ రవీందర్, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్లు జ్యోతి ,శ్రీనివాసరావుజిఎంహెచ్ మరియు పోచమ్మ కుం ట ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ,వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

### ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా

# ఆదాము శాంతమ్మ ఫౌండేషన్ మెగా వైద్య రక్తదాన శిబిరం



**ధర్మసాగర్, జూన్ 14(జనం సాక్షి):** ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మసాగర్‌లో గంగారపు ఆదాము శాంతమ్మ ఫౌండేషన్ ( జి ఏ ఎస్ ఎఫ్ ) ఆధ్వర్యంలో,ఫాదర్ కొలంబో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, మెడికేర్ జనరల్ హాస్పిటల్ సౌజన్యంతో పునీత అంతోని దేవాలయ ప్రాంగణంలో ఉచిత మెగా వైద్య శిబిరం,రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో 300 మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు.30 మందికి పైగా యువతీ యువకులు, గ్రామస్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా మెడికేర్ జనరల్ హాస్పిటల్ డైరెక్టర్ ఫాదర్ చిన్నపరెడ్డి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. జి ఏ ఎస్ ఎఫ్ వ్యవస్థాపక చైర్మన్ గంగారపు అజయ్ ఆదాము మాట్లాడుతూ తమ తండ్రి జ్ఞాపకార్థం ఫౌండేషన్‌ను ప్రారంభించామని,సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా,విచారణ గురువులు ఫాదర్ జోజి బాబు,ఫాదర్ సంజయ్,మెడికేర్ జనరల్ హాస్పిటల్ వైద్యులు,సిబ్బంది, కుటుంబ సభ్యులు బూడిద విజయ,జన్ను అనురాగ్,గంగారపు సునీత,జ్యోతి,యాకోబు, పోలుమారి ప్రవీణ్ కుమార్,పోలుమారి ప్రఫుల్ల కుమార్,ఇసంపల్లి రవితేజ, నందకిషోర్,మధుకర్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ దిగ్గజంకు కష్టకాలం మెరుగైన వైద్యం కోసం ఎదురుసూపు

## మాజీ వైస్ ఎంపీపీ కాడరీ సదానందం ఆత్మ గోస





**జనం సాక్షి ఎల్కతుర్తి** మండలంలోని దామెర గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మాజీ వైస్ ఎంపీపీ కడారి బింగి సదానందం. కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు కీలకం ఆయన చేసిన సేవలు కాంగ్రెస్ పార్టీకి మరువలేనివి గత 50 ఏండ్ల సుదీర్ఘ పోరాటములో కాంగ్రెస్ పార్టీ కి ఏకధాటిపై నడిపించిన వ్యక్తి గత 15 ఎండ్ల కింద దామెర గ్రామమునుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎంపీటీసీ గా భారీ మెజార్టీతో గెలిచి మండల ప్రజా పరిషత్ కు వైస్ ఎంపీపీ గా ఎన్నికై ప్రజా శ్రేయస్సు తో ప్రజా సమస్యలను నెత్తిన వేసుకుని అన్నో సంకేమ పథకాలు అమలు చేసి గ్రామం తో పాటు పలు గ్రామాలను దృష్టిలో ఉంచుకొని అభివృధి పదములో నడిపించిన వ్యక్తి ఈరోజు కాడరీ సదానందం గత ఐదు ఏండ్లుగా" పెరల్స్" బాధ పడుచూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారని ఆయన ఆవేదనతో తెలిపారు . అతి పెద్ద దిక్కుగా పేరుగాంచిన బింగి సదానందం నేడు కుటుంబం దివాల తియ్యగా రాజకీయ పార్టీ నాయకులు గానీ ఇతర పార్టీల స్నేహితులు గానీ పట్టించుకోక పోవడం మనస్థాపానికి గురైనట్లు తెలిపారు జీవితాంతం కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు ప్రజలపై ఉంచిన మమాకారం కొంతవరకు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ జీవిస్తున్నాం అని అన్నారు గ్రామము లో కాడరీ సదానందం (బింగీ) కాదరి బాల ఎల్లయ్య ముందు వరుసలో ఉంటూ కలిసిమెలిసి ప్రజా శ్రేయస్సు కు పాటు పడేవారని బాల ఎల్లయ్య మన మధ్య లేకపోవడం పై ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవాలు మరువలేని వాణి ఒకప్పుడు దామెర గ్రామం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న గ్రామం రాను రాను ఐక్యత లోపించిదాని ఆయన మాటల ద్వారా తెలిసింది ఎంత సేవ చేసినా ప్రజల మనసులో ఉంటామని ఈసందర్భంగా సదానందం మీడియా ద్వారా తెలిపారు.

# కారుణ్య నియామకాలతో 60 కుటుంబాల్లో వెలుగులు

- ఎమ్మెల్యే కృషికి ఫలితం... అభ్యర్థుల కళ్లలో ఆనందం
- విధుల్లో నిబద్ధత చూపండి
- నియామకాలు పొందిన వారికి జీఎస్సార్ సూచన

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన కారుణ్య నియామకాలు చివరికి దక్కాయి. శనివారం సింగరేణిలో ఉద్యోగాలు అందుకున్న భూపాలపల్లి డివిజన్‌కు చెందిన 60 మంది అభ్యర్థులు ఆదివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీ భావోద్వేగంగా సాగింది. ఉద్యోగాలు వచ్చిన అభ్యర్థులు జీఎస్సార్‌ను శాలువాలతో సత్కరించారు. కృతజ్ఞతతో కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ కారుణ్య నియామకాల ప్రక్రియలో తాము ఎన్నో ఇబ్బందులు పడ్డామని చెప్పారు. ఫైళ్లు



పెండింగ్‌లో పడ్డాయి. అధికారుల చుట్టూ తిరిగారు. ఆ సమయంలో జీఎస్సార్ తమ సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తారు. ప్రభుత్వంతో నేరుగా మాట్లాడి న్యాయం జరిగేలా చేశారని అన్నారు. తమ పక్షాన గట్టిగా నిలబడి ఉద్యోగాలు సాధించిపెట్టినందుకు ఎమ్మెల్యేకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి కారుణ్య నియామకాలు అంటే మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఇచ్చే భరోసా. ఒక కుటుంబానికి జీవనాధారం. ఆ భరోసా ఇప్పుడు 60 కుటుంబాలకు దక్కింది. దీని వెనుక జీఎస్సార్ పట్టుదల, నిరంతర కృషి ఉందని అభ్యర్థులు కొనియాడారు. అభ్యర్థుల సన్మానం స్వీకరించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వారికి అభినందనలు తెలిపారు. ఇది కేవలం ఉద్యోగం కాదు, బాధ్యత అన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. విధుల్లో నిబద్ధత, నిజాయితీ చూపించాలని దిశానిర్దేశం చేశారు. కుటుంబాన్ని పోషించుకున్నట్లే సంస్థను కూడా ప్రేమించాలని చెప్పారు. ప్రభుత్వం కార్మిక కుటుంబాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని జీఎస్సార్ గుర్తు చేశారు. కారుణ్య నియామకాల విషయంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. 60 మంది యువతకు ఉద్యోగాలు రావడంతో భూపాలపల్లి నియోజకవర్గంలో హర్షం వ్యక్తమవుతోంది. క్యాంపు కార్యాలయం వద్ద అభ్యర్థుల కుటుంబ సభ్యులు కూడా స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు.

# రైతన్న కాటేస్తున్న డీలర్లు

ఆఫర్లను దాచిపెట్టి, ఎక్స్‌పైరీ వేస్ట్ స్టాక్‌ను ఎక్కువ రేటుకు అమ్మి రైతులను మోసం చేయడం జరుగుతోంది.

**ఫిర్యాదు చేసే దారులు**

1. టోల్ ఫ్రీ నంబర్ 1800–425–3355 తెలంగాణ వ్యవసాయ శాఖ కంట్రోల్ రూమ్. మోసం జరిగితే వెంటనే కాల్ చేయాలి. మండల వ్యవసాయ అధికారి ప్రతి మండలానికి ఒకరు ఉంటారు. వీళ్ల దగ్గర లిఖితపూర్వక ఫిర్యాదు ఇస్తే సీడ్, ఫర్టిలైజర్ ఇన్‌స్పెక్టర్ సడెన్ చెకింగ్ చేస్తారు. "ప్రజావాణి" కలెక్టరేట్‌లో: ప్రతి సోమవారం భూపాల్‌పల్లి కలెక్టరేట్‌లో జరుగుతుంది. బిల్లు, ఫోటోలతో వెళ్తే డైరెక్ట్ యాక్షన్ తీసుకుంటారు. వాట్సాప్ 92464 72342: వ్యవసాయ శాఖ అధికారిక నంబర్. ఫోటో, వీడియో పంపితే స్పందిస్తారు. ఒకవేళ ఎక్స్‌పైరీ, నకిలీ, ఎక్కువ రేటు అమ్మితే లైసెన్స్ రద్దు క్రిమినల్ కేసు పెట్టే అధికారం వ్యవసాయ అధికారి కి ఉంది. సెక్షన్ 3/7 ఇజుశాష్టి కింద కేసు నమోదవుతుంది.

ఈ ప్రాంతంలో ప్రజలు వస్తువులు కొనేముందు రైతులు పురుగు మందులు కొనేముందు ఒకటికి రెండుసార్లు కుటుంబ సభ్యులతో చర్చించి మందును కొని పిచికారి చేయాలి ఇంతకు ముందే నష్టపోయాం అని రైతు అంటున్నారు. . ఇకనుంచి వ్యవసాయ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి న్యాయం చేయాలని ఈ ప్రాంత అమాయక రైతులు కోరుతున్నారు.

## ఎన్సిసి నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తుంది

**లెఫ్టినెంట్ కల్నల్ డి వి సంతోష్ మెహర్**



**వరంగల్ ఈస్ట్, జూన్ 14 (జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని మామునూర్ పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో 8 (టి) గర్ల్స్ బెటాలియన్ ఎన్సిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంబైన్డ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్–2 శిబిరం రెండవ రోజు ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ శిబిరంలో 8(టి) గర్ల్స్ బెటాలియన్ మరియు 11(టి) బెటాలియన్‌లకు చెందిన మొత్తం 600 మంది క్యాడెట్లు పాల్గొంటున్నారు. శిబిరం రెండవ ఆదివారం నిర్వహించిన ప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ, కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ డి.వి. సంతోష్ మెహర్ క్యాడెట్లను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, ఎన్సిసి శిబిరాలు కేవలం శిక్షణా కార్యక్రమాలు మాత్రమే కాకుండా జీవితంలో విజయాన్ని సాధించేందుకు అవసరమైన క్రమశిక్షణ, నాయకత్వం, సమయపాలన మరియు జట్టు స్ఫూర్తిని పెంపొందించే వేదికలని తెలిపారు. శిబిరంలో లభించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, శిక్షణా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని క్యాడెట్లకు సూచించారు.



## రాష్ట్ర స్థాయిలో డఫోడిల్స్ పాఠశాలకు విశిష్ట గుర్తింపు

- గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న చైర్మన్ చింతల నరేందర్

**నర్సంపేట, జూన్ 14 (జనం సాక్షి) :** విద్యా రంగంలోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందంజలో నిలుస్తున్న నర్సంపేట డాఫోడిల్స్ పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ ప్రకటించిన రాష్ట్ర స్థాయి అవార్డుల్లో విశిష్ట సేవల విభాగంలో డఫోడిల్స్ పాఠశాల ఎంపికైంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా డఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు. రక్తదానంపై విద్యార్థులు, యువతలో అవగాహన కల్పించడం, స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను నిర్వహించడం, సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడం వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినందుకు డఫోడిల్స్ పాఠశాలకు ఈ గుర్తింపు లభించింది. విద్యార్థుల్లో మానవతా విలువలు, సామాజిక బాధ్యత పెంపొందించే దిశగా పాఠశాల చేపడుతున్న కార్యక్రమాలు రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకోవడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ, రక్తదానం ప్రాణాలను కాపాడే మహోన్నత సేవ అని పేర్కొన్నారు. విద్యాసంస్థలు సామాజిక చైతన్యానికి కేంద్రాలుగా మారాలని, యువతలో సేవాభావం పెంపొందించడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.

# శరవేగంగా రోడ్డు విస్తరణ పనులు

- మంగపేటకు మహర్దశ... రూ. 2.93 కోట్లతో శరవేగంగా 'మోడల్ రోడ్' పనులు!
- నెరవేరుతున్న మంగపేట ప్రజల చిరకాల వాంఛ.. సెంట్రల్ లైటింగ్ సిస్టం

**మంగపేట జూన్ 14(జనంసాక్షి) :** మంగపేట మండల కేంద్రంలో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ప్రధాన రహదారి సరికొత్త రూపు సంతరించు కోబోతోంది. ప్రజాప్రతినిధులు, అధికారుల ప్రత్యేక చొరవతో మంగపేట ముఖచిత్రాన్ని మార్చేసేలా రహదారి అభివృద్ధి పనులు శరవేగంగా దూసుకుపో తున్నాయి. మండల స్థానిక ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రధాన రహదారి విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులు ప్రస్తుతం యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయి. గంపోనిగూడెం నుండి వడ్డెర కాలనీ వై జంక్షన్ వరకు సుమారు రూ. 2 కోట్ల 93 లక్షల భారీ అంచనా వ్యయంతో సుమారు 990 మీటర్ల పొడవునా ఈ ఆధునీకరణ పనులు జరుగుతున్నాయి. గతంలో ఈ రహదారిపై రాత్రి వేళల్లో ప్రయాణించాలంటే వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. చీకటి కారణంగా ప్రమాదాలు కూడా జరిగేవి. అయితే, ప్రస్తుత అభివృద్ధి పనుల్లో భాగంగా రోడ్డును మరింత విస్తరించడమే కాకుండా, రోడ్డు మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేసి అత్యాధునిక సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ను అమరుస్తున్నారు. ఈ పనులు



పూర్తయితే మంగపేట మండల కేంద్రం నగరాలను తలపించేలా సరికొత్త వెలుగులతో జిగేల్‌మననుంది. తమ దశాబ్దాల కల నెరవేరుతుండటంతో మంగపేట మండల కేంద్ర ప్రజలు, వ్యాపారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విస్తరణతో ట్రాఫిక్ సమస్యలు తీరడమే కాకుండా, వ్యాపారాలు కూడా వృద్ధి చెందుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, నాణ్యతా ప్రమాణాలతో పనులను వేగవంతం చేశాం అని త్వరలోనే రోడ్డు నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం అని సంబంధిత కాంట్రాక్టర్ వెల్లడించారు. ఏది ఏమైనా.. ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ, మంగపేటను ప్రగతి పథంలో నడిపిస్తున్న ఈ రోడ్డు అభివృద్ధి పనుల పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# దేవాదులకు సృష్టికర్తలు ఎవరూ లేరు : పల్లా రాజేశ్వర్ రెడ్డి

**పాలకుర్తి ఉద్యమాలకు చిరునామా : దేశపతి శ్రీనివాస్**
**మరో ఉద్యమంలా సభ్యత్వ నమోదు : సత్యవతి రాథోడ్**
**రేవంత్ అబద్ధాలకోరు : ఎర్రబెల్లి దయాకర్ రావు**

**పాలకుర్తి/ దేవరుప్పుల జూన్ 14 (జనంసాక్షి) :** దేవాదులకు హెలికాప్టర్లో వెళ్లి కొబ్బరికాయ కొట్టినంత మాత్రాన సృష్టికర్త తానేనని కడియం శ్రీహరి చెప్పుకోవడం సిగ్గుచేటని. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ధ్వజమెత్తారు. దేవరుప్పుల మండలం కోలుకొండ వినాయక కన్వెన్షన్ హాల్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధ్యక్షత వహించగా. ముఖ్య అతిథులుగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి. ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్. దేశపతి శ్రీనివాస్. హాజరై కీలక ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 2002లో దేవాదుల ప్రాజెక్టు నిర్మాణానికి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి కడియం శ్రీహరి కొబ్బరికాయ కొట్టినంత మాత్రాన, దేవాదుల సృష్టికర్త అని చెప్పుకోవడం ప్రజలను మోసం



చేయడమేనని విమర్శించారు. దేవాదుల నిర్మాణానికి సృష్టి కర్తలు ఎవరు లేరని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజలకు గెలిపించడం. ఓడించడం వెన్నతో పెట్టిన విద్య అని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఓ పక్క రైతులు ఇబ్బంది పడుతుంటే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. ఝాన్సీ రెడ్డి. ఇద్దరు రీల్స్ చేసుకొని జీవిస్తున్నారని. మాజీ మంత్రి దయాకర్ రావు రైతుల బాధలను పట్టించుకోని రియల్ జీవితం గడుపుతున్న గొప్ప నాయకుడని కొనియాడారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ టిడిపిలో ఉండి అనేక అబద్ధాలు మాట్లాడి. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేసేవాడని విమర్శించారు. అనంతరం ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో పాలకుర్తి నియోజకవర్గానికి ప్రత్యేక చరిత్ర ఉందని. ఈ ప్రాంతంలో అనేకమంది విప్లవకారులు సాహితీవేత్తలు జన్మించిన నేల అని, అన్నారు. ఇక్కడ వీర తెలంగాణ విప్లవ పోరాటానికి నాంది పలికిన చాకలి ఐలమ్మ. షేక్ బందగి. దొడ్డి కొమురయ్య లాంటి నడి ఆడిన ఉద్యమభూమి అని కొనియాడారు. ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ఒక్కొక్క ఓటును మనం జాగ్రత్తగా చూసుకుంటే మనకు ఆ పరిస్థితి తప్పదనే ఉద్దేశంతో ఈ శిక్షణ శిబిరం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, పెద్ది సుదర్శన్ రెడ్డి. ఆరూరి రమేష్, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ సతీష్, మోటివేషనల్ స్పీకర్ శ్రీపాద రావు. మాజీ జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్. రమాకాంత్. టిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి. గాంధీ నాయక్. ఎర్రబెల్లి వినయ్ రావు. కొల్కొండ సర్పంచ్ కోతి ప్రవంతి–ప్రవీణ్. ఐసవ మల్లేశం, తదితరులు ఉన్నారు.